'మాజీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నుంచి తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హెూలీ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే నిర్వహించిన హెూలీ వేడుకల్లో తాను పాల్గొన్న సందర్భంగా నకిరేకల్ మెయిన్ సెంటర్ లో వీరేశం ఎదురుపడ్డారని, ఈ సందర్భంలో తనను చంపేస్తానని వందల మంది సమక్షంలో బెదిరించాడని పేర్కొన్నారు.. గతంలో వీరేశం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కూడా తనపై అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశాడని, ప్రస్తుతం చంపుతానని బెదిరిస్తున్నాడని తెలిపారు. బహిరంగంగా తనను హెచ్చరించిన వీరేశంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 08 మార్చి 2023

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ -నకిరేకల్

అకారణంగా తనను బెదిరింపులకు గురిచేసి కులం పేరుతో దూషించి చంపుతా అని బెదిరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ నకిరే కల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఎంపీటీసీ బొజ్జ సుందర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెలె కు హెూలీ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అనంతరం నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఆయన నిర్వహించిన ర్యాలీలో తాను పాల్గొనడం జరిగిందని, ఈ క్రమంలో కేతేపల్లికి చెందిన నకిరేకల్ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, ఆయన డ్రైవరు పెర్క రాజుతో పాటు మరికొందరు తనను చంపుతామని బెదిరించారని, కులం పేరుతో దూషించారని ఈ విషయమై వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

స్త్రీ శక్తికి సాటేది..

మహిళా దినోత్సవం పండుగలా జరుపుకునే రోజు కాదు. మహిళలు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలను రూపొందించుకునే రోజు అంతర్జాతీయ మహిళ దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని జరుపుకుంటుంన్నారు. ప్రారంభంలో దీనిని అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవంగా వివిధ దేశాలలో వేర్వేరు తేదీల్లో నిర్వహించేవారు.1977లో ఐక్య రాజ్య సమితి మార్చి 8ని అంతర్జాతీయ మహిళ దినోత్సవంగా అధికారికంగా ప్రకటించడంతో ప్రపంచ దేశాలన్నీ మహిళ దినోత్సవాన్ని మార్చి 8న నిర్వహిస్తున్నాయి. కానీ నేటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. వరకట్నపు చావులు, లైంగికదాడుల, వేధింపులు ఇలా అన్ని రంగాల్లోనూ మహిళలకు ఎదరయ్యే వివక్ష, అసమానతలు మన సమాజంలో సర్వసాధరణమైన విషయాలుగా మారిపోయాయి.



నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- **దేశంలో మహిళలపట్ల నేటికీ కొనసాగుతున్న వివక్ష**

నవతెలంగాణ నల్లగొండ

10 గంటల పని దినాలు, పురుషులతో సమానమైన వేతనాల కోసం అమెరికాలోని పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో మొదటి సారిగా 5వేల మంది మహిళలు ఆందోళనను నిర్వహించారు. ఈ ఆందోళన సమ్మె రూపంలో ఇతర ప్రాంతాలకు విస్తరించి చివరికి 1857 మార్చి 8న విజయవంతమై అక్కడి మహిళలకు పురుషులతో సమాన గౌరవం దక్కడంతో మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. చరిత్రను అనుసరిస్తూ ఇదే రోజున సాధికారక సాధన కోసం మహిళలు అనేక పోరాటాలను నిర్వహించారు. ప్రాచీన గ్రీకు రాజ్యంలో లీసిస్ట్రాటా అనే మహిళ ఫ్రెంచ్ విప్లవం ద్వారా యుద్ధానికి ముగింపు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. యుద్ధం వల్ల మహిళలపై రోజు రోజుకు పెరిగిపోతున్న హత్యాచారాలను నిరోధించాలని డిమాండ్ చేస్తూ పార్సి మహిళలు ఇదే రోజు వెర్సైల్స్‌లో ప్రదర్శన నిర్వహించారు. అమెరికాలో 1909 ఫిబ్రవరి 28న అమెరికా సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. 1910లో కోపెన్‌హేగల్ సోషలిస్ట్ ఇంటర్నేషల్ వారు మార్చి 8న మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు.

2020 ఉమెన్స్ డే థీమ్ .... 'ఈచ్ ఫర్ ఈక్వాల్'

'ఈచ్ ఫర్ ఈక్వాల్' అనే థీమ్‌తో 2020 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. సమానత్వపు ప్రపంచమే శక్తి వంతమైన ప్రపంచం. అందుకే మహిళల సాధికారత కోసం విద్య, ఉద్యోగాలు, భద్రత, ఆరోగ్యం, ఆదాయం, నాయకత్వం, సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా మహిళలకు సమానత్వం కల్పించడం ద్వారా సమసమాజాన్ని నిర్మించాలి.

దేశంలో మహిళల అసమానతలు

భారత దేశంలో మహిళలు పురుషులతో పోలిస్తే రోజుకు 5గంటల పాటు ఎలాంటి ప్రతిఫలం లభించని పని చేస్తున్నారు. ఆర్థిక సాధికారతలో మహిళల వెనుకబాటుకు ఇదే ప్రధాన కారణం. 2015లో వెలువరించిన ఒక నివేదిక ప్రకారం భారతదేశంలోనే స్త్రీ, పురుషుల మధ్య అసమానతలను స్పష్టంగా వివరించినది. మొత్తం 145 దేశాలలో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వంలో భారతదేశం 108వ స్థానంలో ఉన్నది. ఆర్థిక భాగస్వామ్యంలో 139వ స్థానంలో, విద్యలో 125 స్థానంలో, వైద్యం, ఆరోగ్యం 143 స్థానంలో ఉన్నది. భారతదేశంలో అసమానతలు కొనసాగడానికి ప్రధాన కారణం పురుషాధిక్య భావజాలం, మహిళ శక్తిని గుర్తించక పోవడం. రాజకీయ, ఆర్థిక రంగాలలో అసమానతలు అధికంగా ఉన్నవి. ప్రగతి బాటలో స్త్రీ, పురుషుల మధ్య అంతరం తగ్గుతూ ఉంటేనే స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. రాజకీయ రంగంలో అంతరాలను అధిగమించితేనే దేశం అభివృద్ధి చెందుతుంది.

స్త్రీ లేనిదే సృష్టి లేదు...ఎస్పీ కే.అపూర్వరావు,నల్లగొండ



స్త్రీ లేనిదే జననం లేదు . స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీ లేనిదే మనుగడ లేదు, స్త్రీ లేనిదే అసలు సృష్టే లేదు. జగతిలో స్త్రీకి ఉన్నత స్థానం కలదు.మహిళలు చట్టాల పైన, వారి హక్కుల పైన అవగాహన కలిగి ఉండాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. వారి హక్కుల సాధన కోసం పోరాడాలి. మహిళా సాధికారత దిశగా సాగాలి. ముఖ్యంగా మహిళలు దిశ యాప్ పై అవగాహన కలిగి ఉండాలి. బాలికలు బాల్య వివాహాల పై జాగ్రత్తగా ఉండాలి. చదువు పట్ల శ్రద్ధ వహించాలి. అలాగే ఈవిటీజింగ్ చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండి అలాంటి వారిపై పోలీసుల దృష్టికి తీసుకురావాలి. స్త్రీ ఒక మాతృమూర్తిగా, ఒక చెల్లిగా, ఒక అక్క గా మగవాడి జీవితం లో సగభాగంగా ఉండడం గమనార్హం.

అవరోధాలను అధిగమిస్తూముందుకు సాగాలి : పాలడుగు ప్రభావతి, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి, నల్లగొండ



సృష్టికి మూలం స్త్రీ. స్త్రీ లేకపోతే సృష్టేలేదు. అంతటి మహోన్నత శక్తి గలిగిన మహిళ నేటి నవ సమాజంలో సాటి సభ్యసమాజాన్ని చూసి కన్నీరు పెడుతోంది. ఆడపిల్ల పుట్టిందంటేనే భారంగా భావించే దుస్థితి దేశంలోనే ఉన్నది. బయటి ప్రపంచాన్ని చూడకుండానే చాలా మంది ఆడపిల్లలు అసువులుబాస్తున్నారు. ఆడపిల్లను కనడం, చదివించటం, పెండ్లి చేయటం, భారంగా భావించే తల్లిదండ్రులు దేశంలో చాలా మంది ఉన్నారు. అసలు ఆడపిల్ల పుట్టిందంటేనే పెద్ద శిక్షగా భావించటం వల్ల ఆడపిల్లల సంఖ్య రోజుకు రోజుకు క్షీణిస్తుంది. విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయం, క్రీడలు, అంతరిక్షం, టెక్నాలజీ రంగం ఏదైనా మహిళలు పురుషులకు సమానంగా ప్రతిభను చాటుకుంటున్నారు. మహిళలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగాలి.

మహిళల సాధికారత నేటికీ నెరవేరలేదు : తుమ్మల పద్మ ,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు, నల్లగొండ



మహాత్మాగాంధీ ఆడది అర్ధరాత్రి నడిరోడ్డుపై నడిచి వెళ్లినపుడే నిజమైన స్వాంతత్ర్యం అన్నారు. కానీ నేడు పట్టపగలే మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళలకు తగిన సౌకర్యాలు భద్రత కల్పించటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఫలితంగా మహిళలపై వేధింపులు, హింస, లైంగికదాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆహార పదార్థాల ధరలు పెరగటం వల్ల పౌష్టికాహార లోపంతో మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు, శ్రామిక మహిళలకు బీమా సౌకర్యం, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన వర్కర్లు, పారిశుధ్య వర్కర్లను ప్రభుత్వం గుర్తించి కనీస వేతనాన్ని అందించనప్పుడే మహిళలకు నిజమైన సాధికారిత, మహిళా దినోత్సవానికి సార్థకత చేకూరుతుంది.

అవకాశాలు అందిపుచ్చుకుని మహిళలు మరింత ముందుకు రావాలి : మామిడి ప్రమీల పీపీ, నల్గొండ



ఎడ్యుకేషన్ పరంగా ఆడపిల్లలకి అన్ని రకాల రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అత్యున్నతమైన స్థానాల్లో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పుడితే కుటుంబమంతా పండగ చేసుకునే రోజుల్లో మనం ఉన్నప్పటికీ మహిళలపై అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు మాత్రం నానాటికీ పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మహిళా చట్టాలను కఠినతరం చేసి మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఉంది. ప్రతి విషయంలో కూడా స్త్రీ, పురుషులిద్దరూ సమానమైన ప్రాధాన్యత ఉన్నప్పటికీ మహిళలు మరింత ముందుకు వచ్చి అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలి.

మహిళలకు రక్షణ కల్పించాలి
వంగపల్లి పద్మ... వసతిగృహం సంక్షేమ అధికారి,కోదాడరూరల్



మహిళలపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయి.వారికి ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి. బాలికలపై వేధింపులు మహిళలతో దౌర్జన్యాలు న్యూస్‌లో వస్తే మాత్రమే బయట ప్రపంచానికి తెలుస్తున్నాయి. అలా తెలియకుండా జరిగేవి అనేకం వున్నాయి.మహిళలకు బాలికలకు ఆయా ప్రభుత్వాలు కచ్చితంగా నూతన చట్టాలు తీసుకొచ్చి రక్షణ కల్పించి వారి అభ్యున్నతకు కృషి చేయాలి. వసతి గృహాలలో బాలికల రక్షణ కోసం కరాటే,కుంగ్‌ఫూ లాంటివి నేర్పించాలి.దీనివల్ల వారి ఆరోగ్యానికి కాకుండా వారి స్వీయరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసే మహిళలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి
ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, భువనగిరిరూరల్



మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి.ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు.అయినప్పటికీ మహిళలు మరింత ముందుకు వచ్చి అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలి ప్రభుత్వాలు కూడా మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు కృషి చేయాలి. నేను రాజకీయరంగంలో రాణించడానికి నా భర్త ప్రోత్సహించారు. మహిళలను ప్రోత్సహించి వారి ఎదుగుదలకు పాటుపడాలి.

మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం కేసీఆర్ కీలకనిర్ణయాలు
జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు ,సూర్యాపేట



రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత కోసం సిఎం కేసిఆర్ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల సాంస్కృతిక, రాజకీయ, సామాజిక ఆర్థిక విజయాల జ్ఞాపకార్థం.లింగ సమానత్వం, మహిళల హక్కులు, మహిళలపై హింస వంటి సమస్యలపై దృష్టి సారిస్తూ నిర్ణయాలు తీసుకోవడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.రాజకీయాలలో మహిళలు కూడా ఎదగాలి.రాష్ట్రంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించటంతో నేడు తనకు ఇతర మహిళా ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవ చేసే అవకాశం కలిగింది. మహిళా ఉద్యోగులందరికి మార్చి 8న ప్రత్యేక సెలవు దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. తాను జిల్లా ప్రజా పరిషత్ మొట్టమొదటి చైర్‌పర్సన్‌గా ఎన్నిక కాబడినానంటే దానికి కారణం జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆశీస్సులతోనే.మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

సమానత్వం మాటల్లోనే...ఆచరణలో కాదు: అలుగుబెల్లి సుధా గృహిణి ,నల్గొండ



భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలైన మహిళలు నేటికి దోపిడీకి గురవుతూనే ఉన్నారు. గృహిణిగా శ్రమజీవిగా, ఉద్యోగినిగా, ప్రజా ప్రతినిధిగా అన్ని రంగాల్లో సమర్థవంతంగా పనిచేస్తున్న మహిళలకు తగిన గుర్తింపు, సమాన వేతనం దక్కటం లేదు. మహిళల సమానత్వం మాటలలోనే తప్పా ఆచరణలో కానరాదు. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ సుదూర స్వప్నంగానే మిగిలిపోయింది. భారత రాజ్యాంగం దేశంలోని పౌరులందరికి సమాన అవకాశాలను కల్పించింది. కానీ ఆదర్శానికి వాస్తవాలకు మధ్య అగాధం పెరుతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా మహిళలు వివిధ రంగాల్లో పట్టుదలతో విజయం సాధించి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట
ప్రభుత్వ విప్, అలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కొట్లాడి సాధించిన స్వరాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లోనూ తగిన ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుంది. అన్ని శాఖలలో మహిళా ఉద్యోగులకు తగిన గౌరవం, ప్రాధాన్యత లభిస్తుంది. ప్రభుత్వ విప్‌గా , ఆలేరు శాసన సభ్యురాలిగా ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉంది. ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం నా భర్త డీసీసీబీచైర్మెన్ ,టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి సహకారంతో ప్రతి పనిని ఒక యజ్ఞంగా భావిస్తూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్నాను. మహిళా సాధికారతలో తెలంగాణ రాష్ట్రం భారతదేశనికే ఆదర్శంగా నిలుస్తుందని భావిస్తున్నాను.

మహిళా వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు వెనక్కు తీసుకోవాలి
ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, సూర్యాపేట



మహిళల పట్ల జరుగుతున్న దాడులను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి.మహిళలపై ,విద్యార్థులపై ,ఆడపిల్లలపై జరుగుతున్న లైంగికదాడులను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి.సమాజంలో ఆడపిల్లల పట్ల తక్కువ చూపు చూడడం, ఆంక్షలు పెట్టడం సరికాదు.కుటుంబ వ్యవస్థలో మార్పు వచ్చినప్పుడే సమాజంలో మహిళలకు రక్షణ ఉంటుంది.ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను ధైర్యంగా ఎదిరించాలి. పౌష్టికాహార లోపం, మాతాశిశు మరణాల లాంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలి.మహిళలకు సమాన పనికి సమాన వేతనమివ్వాలి. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి.

మహిళల భద్రతపై మరింత ప్రతిష్టమైన చర్యలు అవసరం
ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ పరిజాతం, ఆలేరుటౌన్



మహిళల భద్రతపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయవలసి ఉంది. మహిళలు అని రంగాలలో నేడు ముందంజలో ఉన్నారు. తల్లిగా, బిడ్డగా , సమాజంలో సేవకురాలిగా, సేవలందిస్తున్నారు. స్త్రీలు ఇంటికే పరిమితం కాకుండా ఉండడానికి ప్రభుత్వాలు మరిన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు సమాజం పట్ల, మహిళల తో ప్రవర్తన అనే అంశంపై అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

స్త్రీ శక్తికి సాటేది...?
సునీత ఉపాధ్యాయురాలు నల్గొండ



మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. 'ఏ పక్షి అయినా ఒక్క రెక్కతో ఎగరలేదు' అన్న స్వామి వివేకానంద మాటలను స్మరిస్తూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శుభాకాంక్షలు. 'సామాజంలో అన్ని మారుతున్నాయి... ఒక్క మహిళల పట్ల సమాజ ఆలోచనా ధోరణి తప్ప' అవును. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వము మన ప్రగతికి మూలం. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో ఉన్నత స్థితికి చేరుకొని స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటుతూనే ఉన్నారు.

మనుషులమని గుర్తించండి

ప్రతీ ఏటా మార్చి ఎనిమిదిన మహిళ దినోత్సవం అంటా... సాధికారతకు ప్రతీకనో సమానత్వానికి నిదర్శనమో తెలుసుకొనేందుకే ఈ ప్రయత్నం అంటా...

ఒక వైపు
అనగారుతున్న విలువలంట..
మరోవైపు
మహిళాభ్యుదయానికి ప్రయత్నాలంట..
మహిళలపై ఆఘాహిత్యాలు
ప్రేమ పేరుతో అన్యాయాలు
మత్తు పదార్థాల వినియోగాలు
హేయమైన ప్రవర్తనలే
హీరోయిజానికి ప్రతీకలంట..
తల్లిని, చెల్లిని, కన్న బిడ్డని
మచ్చుకైనా
గుర్తు తెచ్చుకోని వైనమంట...
చదివేందుకు వణుకు పుట్టే వార్తలంట...
సమాజంలో స్త్రీకి
అణువణువునా అవమానమంట...
అన్ని రంగాలలో
స్త్రీ పురుషునితో సమానంగా
దూసుకుపోతున్న తరుణమంట...
ద్రౌపది ముర్ము, నిర్మల సీతారామన్
ఇలా ఎందరో మహిళామణులు
దేశాన్ని ముందుకు
నడిపిస్తున్న కాలమంట...
కాని,నిర్భయ గాయాలు మాసిపోక ముందే
ప్రీతి మరణం
ప్రతిరోజు ఏదో ఒక మూల
స్త్రీని అణగారుస్తూ,
అవమానిస్తున్న సమయమంటా...
కనుక వద్దే వద్దు..
మహిళా దినోత్సవం
వద్దే వద్దు
మాకసలే వద్దు
ఏరి? మహిళలను గౌరవించే మనుషులు,
ఏరి? మహిళల్ని సంరక్షించే సమాజం
ఏది ? ఎక్కడ?
యత్ర నార్యేస్తు పూజ్యంతే రమంతే
తత్ర దేవతా
అనే ఊరడింపు మాటలు మాకెందుకు
వద్దే వద్దు..
సన్మానాలు, సత్కారాలు, శాలువాలు మాకసలే వద్దు...
స్వాతంత్రదినోత్సవం
గణతంత్ర దినోత్సవంకు
కానరాని లింగ భేదం
మరి మహిళా దినోత్సవానికే ఎందుకో...
ఇంతకీ పురుష దినోత్సవం ఎన్నడో?...
సంవత్సరం పొడవునా
అన్యాయాలు, అఘాయిత్యాలు
అంతులేని అవమానాలంట...
"మహిళదినోత్సవం" అంటూ
ఒక్కరోజులోనేపాపప్రక్షాళనలు అసలెందుకుయిది..
ఏమైనా సాదించామనా?
సాదించాలనా? సాదిస్తున్నామనా?
అయినా మహిళలమని
గుర్తించడమెందుకు
మనుషులమని గుర్తించండి....
ఇదే జరిగిన నాడు
రోజు సమానత్వ దినోత్సవమే



ఎస్.చందన, ఎంఏ., ఎల్ ఎల్ ఎం., అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కం అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, రామన్నపేట

మహిళలు రాజకీయాల్లోకి రావాలి.
మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, సూర్యాపేట



వమహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.మహిళలు రాజకీయంగా ఎదిగినప్పుడే సమాజంలో ఉన్న అసమానతలు తొలగి పోతాయి. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి.మహిళలకు ఆహార భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది. వంటగ్యాస్ ధరలను పెంచటం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మహిళలు, చిన్నారుల, ఆడపిల్లల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.మహిళల రక్షణకు షీ టీం, ఫోకస్, గృహ హింస వ్యతిరేక, వరకట్న వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చింది.రాష్ట్రంలో మహిళల రక్షణకు మహిళా కమిషన్ నిరంతరం పనిచేస్తుంది. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుంది.

సమాన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
సల్మా భాను - జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి,నల్లగొండ కలెక్టరేట్



ఎంత పెద్ద సమస్య వచ్చినా ధైర్యంగా ఎదురుకోవలి. చిన్న విషయాలకే మనస్థాపం చెందకుండా సవాళ్ళను ఎదురుకుంటు ముందుకు సాగాలి.రాజ్యాంగం లో ఉన్న సమాన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అన్ని అవకాశాలను వినియోగించు కోవాలి. రాజ్యాంగం ప్రకారం మన దేశంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారు. దేశ రాష్ట్రపతి మహిళ గా ఉన్న నేల మనది. ఈ నేల ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. దాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడి నలుగురికి సహాయం చేయాలి. మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభకాంక్షలు.

గతంతో పోలిస్తే మెరుగైన మార్పు
సుభద్ర - జిల్లా మహిళ, శిశు, వికలాంగుల, సంక్షేమ శాఖ అధికారిణి,నల్లగొండ కలెక్టరేట్



గత పరిస్థితులతో పోలిస్తే మహిళల్లో నేడు మెరుగైన మార్పు వచ్చింది. ఇంకా మహిళలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరి కాళ్ళపై వారు నిలబడేందుకు కృషి చేయాలి.. ఆ దిశగా ముందుకు సాగాలి. మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతుంది. వాటిని సద్విని యోగం చేసుకోవాలి.

కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నా ఆత్మస్థైర్యంతో ముందుకు రావాలి. అప్పుడే కుటుంబం అభివృద్ధి దిశలో ఉంటుంది. దీంతో జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లగలుగుతుంది.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ

బుధవారం 08 మార్చి 2023

వడ్డీ లేని రుణాల రాయితీ విడుదల

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ ప్రభుత్వం మహిళా దినోత్సవ సందర్భంగా 2018-19%ు%2019-20 సంవత్సరాల బ్యాంకు లింకేజీ కి సంబంధించిన మర్రిగూడ మండలంలోని 728 మహిళా సంఘాల గ్రూపులకు కోటీ 48 లక్షలా 5000 రూపాయలు వడ్డీ లేని రుణాల రాయితీ నిధులు విడుదల చేసినట్టు మర్రిగూడ ఏపీఎం సంకు హరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేడు మునుగోడులో జరిగే మహిళా దినోత్సవ వారోత్సవాలలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులు అందజేస్తామని తెలిపారు.మండలం నుండి ప్రజాప్రతినిధులు, సెర్ప్ సిబ్బంది, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం

నవతెలంగాణ-మర్రిగూడ



హైదరాబాద్‌లోని రెయిన్‌బో ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మర్రిగూడ మండలం దామెర భీమనపల్లిపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల అశోక్ కుమారుడు పగిళ్ల యశ్వంత్‌కు మంగళవారం వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణసహాయంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయంగా, ఎంపీటీసీ విష్ణు రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిరగోని హరినాథ్, కర్నాటి శివ,అయితరాజు గణేష్, సురేష్, రాధా కృష్ణ, మహేష్, కాస శ్రీను,సైదులు, అయితరాజూ కొండల్, పంతంగి మహేష్, సిరికొండ రమేష్, శ్రీకాంత్, మల్లేష్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిక్షణం.. ప్రజల కోసమే

- సేవా భావంతోనే సివిల్స్ ఎంపిక
- మేము సమానమే అని చెప్పుకునే రోజు త్వరలోనే
  అధికారం వచ్చాక కలల సాకారం
- నవతెలంగాణ తో ఇంటర్వ్యూలో జిల్లా అదనపు
  కలెక్టర్ ఖుష్బూగుప్త

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

ఆత్మవిశ్వాసం.. అంతులేని పట్టుదల వెంటే ఉంటే ఏదైనా సాధించవచ్చు.. ఎటువంటి అవరోధాలనైనా అధిగమించవచ్చు. అని నిరూపించారు. మన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా. 2019వ సంవత్సరంలో ఐఏఎస్ అధికారిగా ఎంపికై తనమూడేండ్ల సర్వీస్ కాలంలో ఒత్తిడులను ఏమాత్రం తనదాకా తీసుకురాకుండా ప్రజల పక్షాన ఉంటూ తాను నమ్మిన నీతి.. నిజాయితీ.. న్యాయం వైపు అడుగులు వేస్తుంది. జిల్లాకు వచ్చిన అతి స్వల్ప కాలంలోనే చురుకైన అధికారిణిగా పేరు తెచ్చుకున్న నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. మహిళ సాధికారతపై ఆమె మాటల్లోనే..



మహిళా దినోత్సవం మీకు ఎలా ప్రత్యేకమైనది?

ప్రతిరోజు ప్రత్యేకమైనదే. ఈరోజు స్పెషల్ విషెస్ వస్తు ఉంటాయి. ఒక మహిళ కలెక్టర్ గా ఉండటం గర్వంగా, సంతోషంగా అనిపిస్తుంది. మహిళలు ప్రతి సంవత్సరం సరికొత్తగా చైతన్యం పొందుతూ అభివృద్ధిలో ముందుకు వెళ్లాలి.

ప్రతిరోజు బిజీ షెడ్యూల్ ఉంటుంది కదా. ఖాళీ సమయం దొరికినప్పుడు ఏం చేస్తారు?

తీరిక సమయం దొరకటం చాలా తక్కువ. సమయం దొరికినప్పుడు పుస్తకాలు చదవడం, ప్రతిక్షణం ప్రజలకు ఏం చేయాలనే ఆలోచిస్తూ ఉంటాను.

ఐఏఎస్ కావాలని ఎందుకు అనిపించింది? చిన్నప్పటినుండి ఐఏఎస్ కావాలని ఉండేలా, ఇన్స్పిరేషన్ ఎవరైనా ఉన్నారా?

ఐఏఎస్ కావడం అనేది మా నాన్న కల. వాస్తవానికి నేను ఐఏఎస్ కావాలని అనుకోలేదు. చిన్నప్పటినుండి ప్రజాసేవ చేయాలనే ఆలోచన ఎక్కువ. డిగ్రీ పూర్తయ్యాక కార్పొరేషన్, పీహెచ్‌డీ, సివిల్స్ ఇలా మూడు రంగాలను ఎంచుకున్నాను. అందులో సివిల్స్ బెస్ట్ అనిపించింది.

ప్రస్తుత సమాజంలో మహిళల్లో ఎలాంటి మార్పు వస్తే బాగుంటుంది?

మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలి. సమాజం సహకరించనప్పుడు మనో ధైర్యంతో ఉండాలి. కుటుంబం వారికి వెన్నంటిగా ఉంటూ ప్రోత్సహించాలి. గొప్ప లక్ష్యాలను ఎంచుకోవాలి.

జిల్లాకు ఎప్పుడు వచ్చారు? మీ సొంత రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రంలో మహిళ చైతన్యంలో తేడా కనిపించిందా?

నేను పుట్టింది పంజాబ్ లో, మొదటి పోస్టింగ్ ఎస్ డి ఎం (సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్) బీహార్‌లో ఇచ్చారు. ప్రస్తుతం ఇక్కడ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. పుట్టిన రాష్ట్రంలో కుటుంబం వెన్నంటి ఉంది. సమాజం సపోర్ట్ చేయలేదు. బీహార్‌లో ప్రజలు మహిళా అధికారి ఏం చేస్తుందిలే అనుకున్నారు. అక్కడ సీనియర్ అధికారులు సహకరించారు. వారి సహకారంతో తిరిగి ఆ ప్రజలతోనే మన్ననలను పొందాను.

సార్ కూడా కలెక్టర్ కదా మీకు సలహాలు ఇస్తూ ఉంటారా?

మేమిద్దరం ఒకరినొకరం సహకరించుకుంటాం. రెండు సంవత్సరాల నుండి సార్ తెలంగాణలో ఉన్నారు. నాకు తెలుగు భాష రాదు. ప్రజలను ఎలా అర్థం చేసుకోవాలి. వారు ఏం అడుగుతున్నారు. వారికి ఏం చేయాలి. ప్రభుత్వ పథకాలు, ప్రజలకు చేరవేసే విధానం తదితర అంశాలపై సలహాలు ఇస్తూ ఉంటారు.

అభివృద్ధి అంటూ విషసంస్కృతిలోకి వెళుతున్నాం. మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి. వారికి ఏం న్యాయం జరుగుతుంది?

అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది. మహిళల్లో చైతన్యం, మార్పు వచ్చింది. ఒకప్పుడు సతీసహగమనం ఉండేది. ఇప్పుడు అది లేదు. మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో నిలబడుతున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మహిళలు సమాజంలో మేము సమానమే అని గర్వంగా చెప్పుకునే రోజు త్వరలోనే వస్తుంది.

బాలికలు,మహిళల కోసం మీరు ఏమైనా చేయాలనుకుంటున్నారా?

వారిపై దాడులు, హింసించినట్లు నా దృష్టికి వస్తే ఒక కలెక్టర్ గా నా పరిధిలో ఉన్న పూర్తి సహకారాన్ని అందిస్తా. వారికి అండదండగా ఉంటా.

భ్రూణ హత్యలు సమాజానికి సిగ్గుచేటు. వాటిని ఆపాలంటే ఏం చేయాలి?

అవగాహన లేకే భ్రూణ హత్యలు. పాతకాలం నుండి ఈ పద్ధతి కొనసాగుతూ ఉంది. పురుషులు, స్త్రీలు ఇద్దరు సమానమే అనే అవగాహన కలిగించాలి. నేడు మహిళలు, పురుషుల కంటే ఎక్కువ పనులు చేస్తున్నారు.

సమాజంలో పురుషులు, స్త్రీలను సమానంగా చూస్తున్నారా. ఐఏఎస్ లలో సమానత్వం ఎంతవరకు ఉంది?

సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానమే. వారికి సమానమైన గౌరవం దక్కాలి. ఒకప్పటితో పోలిస్తే ఎంతో మార్పు. సివిల్ సర్వీస్ లో అందరూ సమానమే. బాగా పని చేసే వాళ్ళు, పనిచేయని వాళ్ళు అని మాత్రమే ఉంటారు.

ఉమెన్స్ డే సందర్భంగా మహిళలు, బాలికలకు మీరు ఇచ్చే సలహా? సూచన?

మొదటగా మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. మహిళలు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతోపాటు, విద్య ను అభ్యసించాలి. దీంతో వారి హక్కులను తెలుసుకుంటారు. ఒక అధికారమంటూ పొందిన తర్వాత వారి కలలను వారే సాకారం చేసుకుంటారు.

తోటి ఐఏఎస్ అధికారులతో ఎప్పుడైనా సమస్యగా అనిపించిందా?

నేను చాలా లక్కీ. ఐఏఎస్ అధికారులు అందరూ సపోర్ట్ చేస్తున్నారు. ఎప్పుడు చిన్న చూపు చూడలేదు.

మహిళా సాధికారత అంటే ఏమిటి? వారి హక్కులు ఏ మేరకు కాపాడబడుతున్నాయి?

మహిళలు ఒకరిపై ఆధారపడకుండా తనకు తానే నిర్ణయం తీసుకునే స్థితికి ఎదిగితే మహిళ సాధికారత సాధించినట్టే. అది సాధించాలంటే తనపై తనకు నమ్మకాన్ని ఏర్పరచుకోవాలి, విద్యను అభ్యసించాలి, వారి హక్కులను తెలుసుకోవాలి.

మీడియా, జిల్లా అధికారులు కలిసి ముందుకు వెళితే ఎలాంటి వండర్స్ క్రియేట్ చేయవచ్చు?

రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేటట్లు చేయగలిగితే వాళ్లకు సహాయం చేసినట్లు అవుతుంది. అభివృద్ధిలో మార్పు వస్తుంది.

మహిళగా మీరు ఎలా ఫీలవుతున్నారు?

నేను ఓ మహిళ కలెక్టర్‌గా ఎంతో గర్వపడుతున్నాను. అదనపు కలెక్టర్‌గా ప్రజాసేవ చేయడం ద్వారా గొప్ప అనుభూతి పొందుతూ నా కలలన్నింటిని సాకారం చేసుకోగలుగుతున్నాను.

అరకొర వసతుల నడుమ ఆమనగల్ జాతర

- ప్రచారం లేక తగ్గిన భక్తులు
- ముగిసిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి
  కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-వేములపల్లి



శతాబ్దాల చరిత్ర గల కాకతీయుల కాలం నాటి శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణోత్సవం మండలంలోని ఆమనగల్ గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ముగిసింది. జిల్లాలో జరిగే అతిపెద్ద జాతరలో ఆమనగలు జాతర ఒకటి.మూడు రోజులుగా జాతర ఉత్సవాల్లో భాగంగా కబడ్డీ ,కోలాటం పోటీలు నిర్వహించారు.జాతరలో సరైన వసతులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.క్రీడాకా రులు, కళాకారులకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. జాతర సమయంలోనే జేసీబీలతో తాత్కాలికంగా నీటి వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టారు.లో వోల్టేజీ సమస్యతో విద్యుత్ సమస్య నెలకొందని స్థానికులు వాపోయారు. ఎన్నో శతాబ్దాలుగా ప్రతిఏడాది జరుపుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు తీర్చుకునేవారు.అదేవిధంగా ఈ సందర్భంగా నిర్వహించే పలు క్రీడల్లో రాష్ట్ర నలుమూలల నుండి క్రీడాకారులు హాజరయ్యేవారు. జిల్లాలో భక్తులకు కాకతీయుల కాలం నుండి కొంగుబంగారంగా పిలవబడింది.

కొరవడిన ప్రచారం, తగ్గిన భక్తులు

శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ప్రచారం సరిగ్గా లేకపోవడంతో పూర్తిస్థాయిలో భక్తులకు సమాచారం చేరలేదని సమాచారం. ప్రత్యేకంగా హోలీ రోజు పార్వతి రామలింగేశ్వర కల్యాణం జరగడం అరుదు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి వచ్చేవారు. ఆలయ నిర్వాహకులు ప్రచారం సరిగా చేపట్టకపోవడంతో జాతర జరుగుతున్న సంగతి భక్తులకు చేరలేదు.నలుమూలల నుండి భక్తులకు ప్రత్యేకబస్సులను ఏర్పాటు చేసి భక్తులను తరలించేవారు.ఆమనగల్ జాతరకు ప్రతి ఏటా 20 వేలకు పైగా భక్తులు హాజరవుతున్నారు.తాజాగా ఆలయ నిర్వహణ లోపం వల్ల ఆలయ జాతర ఉత్సవాలను ప్రజల్లోకి తీసుకపోకపోవడం వల్ల దేవాదాయ శాఖకు సైతం ఆదాయం తగ్గనుంది. దేవాదాయ శాఖ, ఆలయ చైర్మెన్ల మధ్య సమన్వయం లేకపోవడంతో జాతరను సమర్థవం తంగా నిర్వహించలేకపోతున్నారని వినికిడి.రాజకీయ ప్రమేయంతో గ్రామంలో వర్గ విభేదాలు నెలకొనడంతో ఆలయ అభివృద్ధి జరగడంలేదని కొందరు వాపోతున్నారు. ఏది ఏమైనా 40 ఎకరాల దేవాలయ భూములు కలిగి ఉండి, దాతల సహకారం సమృద్ధిగా ఉన్నప్పటికీ జాతర నిర్వహణలో లోపం ఉన్నట్లు బహిర్గతమవుతుంది. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఆలయ అభివృద్ధి చేపట్టాలని, జాతరను కన్నుల విందుగా నిర్వహించాలని కోరుతున్నారు.

సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న నిమ్మల రాములు విగ్రహం నుండి జెల్లా విజయ్ కుమార్ ఇంటి వరకు సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డికి కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఉదయం హోలీ సందర్భంగా కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాసానికి వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మా బస్తిలో సీసీరోడ్లు నిర్మించాలని కోరారు. 64 ఏండ్లుగా ప్రధాన రోడ్డు పక్కన 250 మీటర్ల దూరం ఉన్న మా బస్తీలో సుమారు 45 కు పైగా ఇండ్లు ఉన్నాయని, గత 64 సంవత్సరాలుగా దుర్భరమైన మట్టి రోడ్డుమీద రాకపోకలు సాగిస్తూ జీవిస్తున్నామని వివరించారు.మట్టి రోడ్డు వర్షానికి రాళ్లు తేలిన రోడ్ల మీద ప్రయాణించేటప్పుడు ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోయి కాళ్లు, చేతులు విరిగిపోయి సుమారు 10 మందికి పైగా అంగవైకల్యం పొందారన్నారు. ప్రతిరోజు తమ పిల్లలు స్కూలుకు ఈ దారి గుండా వెళ్లాలంటే తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నామని వివరించారు. దీనికి స్పందించిన బ్రహ్మానంద రెడ్డి సమస్యను సాధ్యమైనంత త్వరలో ఎమ్మెల్యే భగత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి మీ తరపున మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గంగా మీ కల నెరవేరే విధంగా సీసీ రోడ్డు వేసే విధంగా నా ఛాయాసక్తుల కృషి చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో వీరయ్య, సూర్యనారాయణరెడ్డి, జెల్లా విజయ్‌కుమార్, డి.శ్రీనివాసరెడ్డి, జార్జి, సైదిరెడ్డి, శ్రీను, స్వామినాయక్, అప్పారావు ఉన్నారు.

సోమిడి గెల్వయ్య మృతి సీపీఐకి తీరనిలోటు

నవతెలంగాణ-డిండి



సోమిడి గెల్వయ్య మరణం సీపీఐకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అన్నారు. సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు సోమిడి శ్రీను తండ్రి సోమిడి గెల్వయ్య అంత్యక్రియలో మంగళవారం పాల్గొని పార్థివదేహంపై భారత కమ్యూనిస్టు పార్టీ జెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెల్వయ్య పార్టీ పిలుపు మేరకు అనేక పోరాటాలలో పాల్గొన్నారన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడతామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చి రెడ్డి, మండలకార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దీన్, మండల సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్‌రెడ్డి, రహమంతపూర్ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బొడ్డుపల్లి రవీందర్‌శర్మ, ఎనమల్ల నవీన్, నూనె వెంకటేశ్వర్లు, వడ్డేమాన్ లచ్చయ్య, వడ్డెమాన్ శంకర్, వడ్డేమాన్ పర్వతాలు, శ్రీను, నూనె పర్వతాలు, హనుమంతు, మధుకర్, ఆంజనేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ: మండలంలోని శివన్నగూడ గ్రామంలో మంగళవారం శ్రీ నీలకంఠ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి రథోత్సవాన్ని తిలకించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, ఆలయ ధర్మకర్త ఆనందరావు, శ్రీధర్‌రావు, నరేందర్‌రావు, రాపోలు గిరి,జాల వెంకటేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



బైక్‌ను ఢీకొన్న లారీ

- తల్లీకూతుళ్లు మృతి

నవతెలంగాణ-దామరచర్ల

బైకును లారీ ఢీకొనడంతో తల్లీకూతుళ్లు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండ్రపోల్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం..బాపట్ల జిల్లా పొంగులూరు మండలం కొండ ముంజులూరు గ్రామానికి చెందిన బత్తుల అంకారావు భార్యా పిల్లలతో కొన్నేండ్లుగా హైదరాబాదులో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అంకారావు భార్య ఆదిలక్ష్మి కుమార్తె ప్రశాంతి కుమారుడు అనిల్‌తో కలిసి తన ద్విచక్ర వాహనంపై సొంతూరికి వెళ్తుండగా దామరచర్ల మండలం కొండ్రపోలు వద్దకు రాగానే గుంటూరు వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొన్నది.దీంతో ఆదిలక్ష్మి (34) , ప్రశాంతి (11) లు రోడ్డుపై పడగా అదే లారీ వారి మీదుగా వెళ్ళిపోయింది. దీంతో తలకు బలమైన గాయాలు కావడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు.గాయాలైన అంకారావు అతని కుమార్ అనిల్ లను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మిర్యాలగూడ ఏరియా వైద్యశాలకు తరలించారు.లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీ కొట్టి ప్రయివేటు బస్సు బోల్తా

- ముగ్గురికి స్వల్ప గాయాలు

నవతెలంగాణ - నార్కట్ పల్లి



ప్రయివేటు బస్సు డివైడర్ ను ఢీ కొట్టి బోల్తా పడిన సంఘటన మండల పరిధిలోని గోపాలయ పల్లి గ్రామ సమీపాన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది . స్థానిక ఎస్సై బోడి గే రామకృష్ణ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం. రావులపాలెం నుంచి హైదరాబాద్ కు 31 మంది ప్రయాణికులను ఎక్కించుకొని బయలు దేరింది. గోపలాయపల్లి సమీపాన చేరుకోగానే డివైడర్ ను ఢీ కొట్టి బోల్తా పడింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారికి స్థానిక కామినేని ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ -విజయవాడ 65 జాతీయ రహదారి కావడంతో హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ జామ్ అయింది విషయం తెలుసుకున్న నార్కట్ పల్లి సీఐ శివరామిరెడ్డి రామకృష్ణ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో బోల్తా పడిన బస్సును రోడ్డుపై నుంచి తొలగించారు. ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

పున్న కైలాష్ తస్మాత్ జాగ్రత్త..



నార్కట్‌పల్లి: భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి బీసీ నేతను అని చెప్పుకునే పున్న కైలాస్‌కు లేదని ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిదని లేకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు తగిన శాస్తి చేస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్ హెచ్చరించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నువ్వు బీసీ నేతను అని చెప్పుకుంటూ డబ్బులు వసూలు చేసే నువ్వు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి మాట్లాడేది.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బలహీన వర్గాల విద్యార్థుల కోసం లక్షల రూపాయలు వెచ్చించి చదువు కోసం తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు.పున్న కైలాష్ ఏది పడితే అది మాట్లాడితే సరికాదని, మరోసారి మాట్లాడితే తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా హోలీ సంబరాలు



- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్
  ఎమ్మెల్యే, ఎస్పీ

నవతెలంగాణ- నల్లగొండ

జిల్లాలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు.
హోలీ.. హోలీల రంగ హోలీ.. అంటూ డ్యాన్స్ కూడా వేశారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి నివాసంలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో నాయకులు, కౌన్సిలర్లు, అభిమానుల మధ్య రంగులు చల్లుకొని హోలీ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి తన నివాసం వద్ద లంబాడి నృత్యాల మధ్యలో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నాడు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అపూర్వరావు హోలీ సంబరాలను జరుపుకున్నారు.
సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ రంగుల పండుగ అందరికీ సంతోషం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.అర్.కె.ప్రసాద రావు, డిఎస్పీలు నరసింహ రెడ్డి,సురేష్, రమేష్,సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, గోపి,ఆర్.ఐ లు నరసింహ చారి, స్పర్జన్ రాజ్, హరిబాబు, సంతోష్,శ్రీను,పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు,సోమయ్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు వన్ టౌన్ సిఐ రైతు గోపి, టూ టౌన్ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలకు హోలీ శుభాకాంక్షలు తెలి పి రంగులు పోశారు. పట్టణంలోని హనుమాన్‌నగర్, వెంకటేశ్వర కాలనీ, శాంతినగర్, పద్మావతి కాలనీ, బి టి ఎస్, సావర్కర్ నగర్, రామగిరి, బస్టాండ్, ఆర్టీసీ కాలనీ , దేవరకొండ రోడ్ కనకదుర్గ కాలనీ, ఎస్ ఎల్ బి సి , తదితర వీధుల్లో చిన్న,పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకున్నారు. గడియారం సెంటర్లో యువకులు పెద్దఎత్తు న అలాయ్‌బలాయ్ తీసుకుంటూ రంగులు పూసు కుంటూ ఆనందకేళిని జరుపుకున్నారు. వీధుల్లో యువకుల సందడి కనిపించింది. రంగుల అమ్మకాలు జోరుగా జరిగాయి. కొందరు మిత్రులు హోలీ సంబ రాలు అనంతరం విందుల్లో మునిగితేలారు.

చండూరు: హోలీ పండుగను పురస్కరించుకొని మంగళ వారం మున్సిపల్ పట్టణంలో కలర్ రంగులతో కులాల అతీతంగా పెద్దలు, మహిళలు, చిన్నారులు తారతమ్యం లేకుండా ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, దోటి వెంకటేష్, సిఐ అశోక్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, కొత్త పార్టీ సతీష్, అన్న పర్తి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలో హోలీ సంబరాలను మంగళవారం చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకొని ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కర్ణాకర్ రెడ్డి ,ఎంపీటీసీ ముత్తయ్య, మేకల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: హోలీ పండుగ సంబరాలు చిట్యాల



పట్టణంలో అంబరాన్నంటాయి. స్థానికులు ఉదయం నుండే పలు రకాల రంగులతో, తమ స్నేహితులను కలుసుకొని రంగులు గుప్పుతూ హోలీని జరుపుకున్నారు. పట్టణంలోని వీధుల్లో రహదారిపై ఎక్కడ చూసినా యువకులు, పురుషులు రంగులతో తిరుగుతూ ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు.

కేతిపల్లి: హోలీ సంబరాలను మంగళవారం కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువతి యువకులు కేరింతలతో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎంపీపీ పెరమాల శేఖర్ జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

హోలీ సంబరాల్లో ఉద్రిక్తత

నకిరేకల్ : రంగుల పండుగ హోలీ సంబురం నకిరేకల్లో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. దీనికి కారణం నువ్వా-నేనా అంటూ సాగిన వైనమే. అధికార పార్టీ ఎమ్మెల్యే డీజే చప్పుళ్లతో తన అనుచరగణంతో భారీ ప్రదర అనగా హోలీ వేడుకలను హోరెత్తించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తన అనుచరులతో భారీ ప్రదర్శనగా డప్పు చప్పుళ్ల కేరింతలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. వారి వారి అనుచరగణంతో హోరెత్తుతున్న హోలీ వేడుకల్లో అనూహ్య సంఘటన ఎదురైంది. స్థానిక ఎమ్మెల్యే మూసీరోడ్డులో గల తన క్యాంపు కార్యాలయం నుండి ప్రదర్శనగా బయల్దేరి మెయిన్ సెంటర్కు చేరుకుంటుండగా అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నిర్వహిస్తున్న ప్రదర్శన మెయిన్ సెంటర్కు చేరుకోవడంతో ఇరువర్గాలు ఎదురెదురుగా తారసపడ్డాయి. అంతే ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. ఏం జరుగుతుం దోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నినాదాలతో తీవ్ర ఉత్కంఠకు తెరలేపారు. ఒకానొక సమయంలో ఇరువర్గాలు ఘర్షణకు దిగుతాయా అనే సందిగ్ధం నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలకు చెందిన అనుచరులను సముదాయించి వెనక్కి పంపించారు. ఆ తరువాత వీరేశం వర్గం ప్రదర్శన ముందుకుకు సాగగా ఎమ్మెల్యే వర్గం మెయిన్ సెంటర్లో డీజే చప్పుళ్లతో ఆటపాటలతో హోలీ వేడుకులను హోరెత్తించారు. అంతా సమసిపోయిందనుకున్న సమయంలో విరేశం అనుచరుల ప్రదర్శన మళ్లీ మెయిన్ సెంటర్కు చేరుకుంది. ఈ తరుణంలో ఇరువర్గాలకు చెందిన వందలాది మంది అనుచరులతో రోడ్డు కిక్కిరిసిపోయింది. ఓ వైపు ఎమ్మెల్యే మరో వైపు మాజీ ఎమ్మెల్యే ఎవరికి వారు నినాదాలు చేస్తూ ఏ క్షణంన ఏం జరుగుతుందోన్న ఉత్కంఠకు తెరలేపారు. వెంటనే పోలీసులు ఇరువర్గాలకు చెందిన అనుచరులను సముదాయించి అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

అంగరంగ వైభవంగా బాలాజీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణపరిధిలోని తమ్మరబండ పాలెం స్వయంభువుగా వెలిసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు.ఈ సందర్భంగా దేవాలయ కార్యదర్శి వెంకట చలపతి మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీ నుండి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగు తున్నాయన్నారు. ఈ కార్యక్ర మంలో అర్చకులు ముడుంబై లక్ష్మణాచార్యులు, వేణు గోపాల చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

సీతారాములుకు జలాభిషేకం

నవతెలంగాణ-మద్దిరాల

మండలపరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో శ్రీ సీతారామ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా రెండవరోజు మంగళవారం గ్రామంలో విగ్రహాల ఊరేగింపు, అనంతరం మహిళలు జలబిందెలతో భారీ సంఖ్యలో పాల్గొని జలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బరపటి ఉపేందర్, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలతశ్రావణ్‌కుమార్, దుగ్యాల రవీం దర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు రేతినేని వెంకటయ్య,తాందారి ప్రతాప్‌గౌడ్, జెన్నయ్య,రఘురాం, గోపి, అరుణ్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారుడు భార్గవాచారికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణ పరిధిలోని మాధవరాయనగూడెం గ్రామానికి చెందిన భార్గవాచారి తండ్రి నారాయణ చారి సీనియర్ మెన్ స్మాష్ రాకెట్ పోటీలకు జాతీయ స్థాయిలో ఎంపిక కావడంతో మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో భార్గవాచారిని సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు.తన నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన భార్గవాచారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,బెల్లంకొండ అమర్, కౌన్సిలర్ అమరబోయిన గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా సభా స్థలం పరిశీలన

నవతెలంగాణ-తుంగతుర్తి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నేడు మండలకేంద్రంలోని రామాలయం ప్రాంగణం ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించే సభాస్థలని మంగళవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి లోటు పాట్లు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో సీఐ నాగార్జునగౌడ్,ఎస్సై డానియల్‌కుమార్,ఏపీఎం నర్సయ్యగౌడ్, సీసీ యాదగిరి,ఐకేపీ సిబ్బంది,బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య,కటకం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలంలోని సీతానగరం తండాలో మంగళవారం టాస్కా గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి మాట్లాడారు.వృద్ధాప్యంలో వున్న తల్లి తండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు.కనిపెంచిన వారిని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.అనేక కుటుంబాల్లో తల్లిదండ్రుల ఆలనాపాలనా చూసుకునే దిక్కులేక అనాథలుగా తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం పిరికెడు మెతుకులు వేసే దిక్కులేక ఆకలికి అ లమటిస్తున్నారని తెలిపారు.పేద గొప్ప అనే తేడా లేకుండా తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో ఉంచుతున్నారని గుర్తు చేశారు.తల్లిదండ్రులను పోషించని వారికి టాస్కా అండగా వుంటుందని హామీ ఇచ్చారు.కనిపెంచిన వారిని పోషించకుండా వుండే పిల్లలను చైతన్యపరిచి తల్లిదండ్రుల గొప్పతనాన్ని తెలియజేస్తామని చెప్పారు.ముసలోళ్ళ బాధలను పట్టించుకోని వారిపై ఆర్డీఓ సహకారంతో 2007 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బానోతుహరిలాల్, ఉపాధ్యక్షులు బి.హరియా, ప్రధాన కార్యదర్శి జూలకంటి కోటిరెడ్డి, సహాయ కార్యదర్శి, బాదావత్ సక్రు,కార్య నిర్వాహక కార్యదర్శి, బాదావత్ లచ్చా,కోశాధికారి,బానోతు లాలుతో పాటు మరో ఆరుగుర్ని కార్యవర్గ సభ్యు లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్, సభ్యులు నాగయ్య పాల్గొన్నారు.

పద్మరాజు కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన నవతెలంగాణ స్టేట్ బ్యూరో ఇన్‌చార్జి బీవీఎన్.పద్మరాజు తండ్రి బొల్లేపల్లి పెద్ద వెంకటరాజు ఇటీవల గుండెపోటుతో మరణించారు.తీవ్రశోకంలో ఉన్న పద్మరాజు కుటుంబ సభ్యులను మంగళవారం ప్రముఖ రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం పరామర్శించారు.బొల్లేపల్లి పెద్ద వెంకటరాజు చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. పరామర్శించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మాజీ సర్పంచ్ తంగేళ్ళ వెంకటచంద్ర, గోపరాజు, పారుపల్లి శ్రీనివాస్‌రావు (శ్రీశ్రీ), పాశం వెంకటనారాయణ, సురేష్, శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.



అన్నెం శిరీషకు నందిని అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని వేపలసింగారం సర్పంచ్ అన్నెం శిరీషకొండారెడ్డి, మహిళా విశిష్ట కీర్తి పురస్కారం 2023 అవార్డును అందుకున్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మహిళా విశిష్ట పురస్కారం 2023 సంవత్సరం సేవానందిని అవార్డును రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మెన్ వకులాపురం కృష్ణమోహన, సినినటీ మంజు భార్గవి చేతులమీదుగా ఆమె అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు కరోనా కాలంలో 60 రోజుల పాటు గ్రామస్తుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఉచిత అన్నదానం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన సందర్భంగా సేవానందిని అవార్డును అందజేశారన్నారు.ఈ కార్యక్రమంలో తారా అకాడమీ సంస్థ చైర్మెన్ సంకె రాజేష్,సిని టెలివిజన్ ప్రముఖులు రోజా రమణి, వై.విజయ, శరోనిలౌస్, రాగిని, దివ్యవాణి, ప్రీతినిగమ్, ఢిల్లీ రాజేశ్వరి, పోతురాజు, రమేశ్‌బాబు, శ్వేతాకిరణ్, పలువురు సినిటీవి నటులు, నృత్య కళాకారులు పాల్గొన్నారు.



మహిళల భాగస్వామ్యంతోనే కార్యక్రమాలు విజయవంతం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మహిళల భాగస్వామ్యంతోనే కార్యక్రమాలు విజయవంతమవుతాయని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జీషాపింగ్‌మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ప్రముఖ వైద్యురాలు దుర్గాభాయితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ముగ్గుల పోటీలతో మహిళల్లో ఉన్న సృజనాత్మకత బయటపడు తుందన్నారు.అనంతరం విజేతలు సట్టు హన్సిక (రూ.5 వేల చీర), తూటిపెల్లి అనూష (రూ.4 వేల చీర), తూటిపెల్లి భారతమ్మ (రూ.3 వేల చీర), తూటిపెల్లి అలివేలు (రూ.2 వేల చీర), తూటిపెల్లి శైలజ (రూ. వెయ్యి చీర)లతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 40 మందికి చీరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్ కుమార్, కొరివి సతీష్, సట్టు పుష్ప, బంగారి చిన్నమల్లయ్య, లొడంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వార్షిక కల్యాణబ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కల్యాణబ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగు తున్నాయి. మంగళ వారం ఉదయం సంతానం లేని దంప తులు గరుడప్రసాదం అందించారు.వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామ కృష్ణమాచార్య, దేవాలయ అర్చ కులు విష్ణువర్ధనాచార్య, పుల్లేశ్వరశర్మ గ్రామ పురోహితులు రాకేష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రాత్రికి ఎదుర్కోలు దివిటీ ఉత్సవం స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, దేవాలయ ధర్మకర్తలు యాదా నర్సింహారావు, సురేష్, మహేశ్ దంపతులు దేవాలయ కమిటీ సభ్యులు లక్ష్మీనర్సింహాశాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, గోపిరెడ్డి పాల్గొన్నారు.



సీపీఎస్ రద్దుపై చర్చ జరగాలి

కోదాడరూరల్ :రాష్ట్రంలో ఈ నెల 9న జరగనున్న కేబినేట్ సమావేశంలో సీపీఎస్ రద్దుపై చర్చించి,పాత పెన్షన్ అమలునిర్ణయం తీసుకోవాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బీజేపీ ప్రభుత్వం కూడా పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల సొమ్మును కార్పొరేట్ పాలు చేస్తున్నాయని ఆరోపించారు.ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకునే, ధనిక రాష్ట్రమైన తెలంగాణలో 1లక్ష 70వేల మంది ఉద్యోగులకు పెన్షన్ భద్రతా భరోసా కల్పించే విధంగా సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు ఓట్‌ఫర్‌ఓపీఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలియజేశారు.



అందని 24 గంటలు విద్యుత్

• ఎండుతున్న వరి పంటలు

నవతెలంగాణ-చిలుకూరు

24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పటమే తప్ప ఆచరణలో మాత్రం జరగడం లేదని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళవారం మండలంలో ఆయా గ్రామాల రైతులు తెలిపిన వివరాల ప్రకారం 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారన్నారు అమరారపు సైదులు అనే రైతు తమకున్న మూడెకరాల పొలంలో ఎస్ఎస్పి కాలువ కట్టపై నుంచి విద్యుత్ మోటార్ సహాయంతో మూడెకరాల పొలం సేద్యం చేస్తున్నాడు.విద్యుత్ పగలు ఐదు గంటలు రాత్రి ఐదు గంటలు మాత్రమే ఇవ్వడంతో పగలు తడిసిన ఒక్క ఎకరం మాత్రమే తడిసిన పొలం రాత్రి మళ్ళీ అదే పొలం తడుస్తుంది.మిగతా పొలం తడవకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఎండలు అధికం కావడంతో దీనికి తోడు 24 గంటల విద్యుత్ ఇవ్వకపోవడంతో పొలం ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడుగా ప్రభుత్వ అధికారులు వారబంది నిర్వహించడంతో పొలం పూర్తిగా ఎండిపోయే ప్రమాదంలో పడుతుందన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తూ వారబంధీని తొలగించి యథావిధిగా నీరందించాలని కోరుతున్నారు.

అలివేలుమంగా సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-చివ్వెంల

ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ధ్వజారోహణ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది.మంగళవారం బండమీది చందుపట్ల వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎదుర్కోల్లు, ధ్వజారోహణ, కల్యాణం నిర్వహించారు.దేవత ఆహ్వానం ఉత్సవమూర్తులకు శతకటాభిషేకం వంద కలశాలతో అభిషేకం నిర్వహించారు. అతి ముఖ్యమైన ఘట్టం గరుడముద్ద కోసం సంతానం లేని భక్తులు అధిక సంఖ్యలో పోటీపడ్డారు.ఈ సందర్భంగా స్వామివారికి పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేకపూజలు జరిపించారు.అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిల కృష్ణ, ఉపసర్పంచ్ శివరాత్రికృష్ణ, ఆలయ చైర్మెన్ ముద్దు వెంకన్న, ఈవో కుశలయ్య, ఆలయకమిటీ సభ్యులు శిగశ్రీను, కలగానివెంకన్న,శిగవీరస్వామి, శ్రీధర్,కొండల్‌రావు,శోభన్‌బాబు, ఆంజనేయులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అన్నదానం మహాదానమని వేక్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంగవరపు గణేష్ అన్నారు.మంగళవారం సూర్యాపేట మండలపరిధిలోని అపూర్వ బధిరుల పాఠశాలలో రమక దీపాన్విత రెండవ జన్మ దినం సందర్భంగా బధిరుల విద్యార్థుల నడుమ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అన్న దానం చేసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా దీపాన్విత తల్లిదండ్రులు మాట్లా డుతూ బధిరుల విద్యార్థుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు రమాక భార్గవ్, ప్రమీల, శ్రీకాంత్, కీర్తన, భవాని, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా హోలీ సంబురాలు

నవతెలంగాణ-తుంగతుర్తి

హోలీ..హోలీల రంగహోలీ.. చమ్మకేలిలా హోలీ అంటూ... ఊరువాడ ప్రజలు హోలీ సంబురాలు అంబరాన్ని అంటాయి.రంగుల పండుగ కేరింతలు ఆనందోత్సవాల మధ్య మంగళవారం ప్రజలుహోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని ఏ గ్రామంలో చూసినా,ఏ వీధిలో చూసిన హోలీ వేడుకలు కనువిందు చేశాయి.చిన్నారులు,యువతీ యువకులు,పెద్దలు రంగుల్లో మునిగి తేలారు.చిన్న పెద్ద కలిసి ఆడిపాడుతూ... రంగులు పూసుకుంటూ సందడి చేశారు.ఈ సందర్భంగా సోమవారం అర్ధరాత్రి కామదహనం కార్యక్రమం ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పులుసు యాదగిరిగౌడ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి మల్లెపాక సాయిబాబా,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,గ్రంథాలయ చైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్,పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్,వంశీ పాల్గొన్నారు.

చివ్వెంల: మండలవ్యాప్తంగా వాడవాడలో స్థానిక ప్రజా ప్రతినిధులు చిన్నారులతో కలిసి హోలీ సంబురాలు జరుపుకున్నారు.పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ హోలీపండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలన్నారు..పలు కార్యక్రమాలలో గ్రామాలప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హోలీ వేడుకలు నిర్వహించారు.ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని ప్రజలకుహోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనాజీపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణశ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: జిల్లా కేంద్రంలో హోలీ పండుగను ప్రతిఒక్కరూ ఘనంగా నిర్వహించుకున్నారు.పట్టణంలోని ఆయ వార్డుల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు పాల్గొని పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ 9వ వార్డులో, తన కార్యాలయంలో డీఎస్పీ నాగభూషణం, కమిషనర్ పి.రామానుజులరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,పట్టణంలోని 26వ వార్డులో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉప్పల లలితదేవి ఆనంద్ వారి నివాసంలో, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రి జగదీశ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో హోలీ సంబురాలు నిర్వహించుకున్నారు.



కోదాడలో...

కోదాడరూరల్ : హోలీ పండుగ ప్రజలందరికీ జీవితాల్లో సరికొత్త వెలుగు నింపాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.తన క్యాంపు కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్వపల్లి :మండలకేంద్రంతో పాటు మండల పరిధిలో గ్రామాల్లో పిల్లలు మహిళలు పెద్దలు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పలువురు నాయకులు ప్రతి ఒక్కరూ హెూలీ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.సంబురాల్లో జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్,వారి కుటుంబ సభ్యులు,వీరితో పాటు పర్సాయపల్లి గ్రామ సర్పంచ్ పుప్పాల శేఖర్,టీపీటీఫ్ మండల అధ్యక్షుడు దబ్బెటి యాదగిరి, యేషబోయిన రాంబాబు, ఆవుల మధు,బానోత్ సైదులు,జీడి ఉపేందర్, సొనబోయిన వెంకన్న, మద్దేపురి మధు,నరేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని కుంచమర్తి గ్రామంలో ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ తన కుటుంబసభ్యులతో కలిసి హోలీ సంబురాలు జరిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్రలింగరాజు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...

నూతనకల్: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హోలీ సంబురాలు నిర్వహి ంచారు.యువతి యువకులు, పెద్దలు కులమతాలకతీతంగా ఒకరికి ఒకరు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు,బాలబాలికలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో హోలీ సంబురాలు అంబరా న్నంటాయి.ఎస్ఆర్‌కె అపార్ట్మెంట్‌ను హోలీ సంబురాలకు వేదికగా ఎంచుకున్నారు.వనితా క్లబ్ వాసవి క్లబ్ సభ్యులు సంప్రదాయ బద్ధమైన రంగులు పూసుకుని సంబరాలు సరదా సరదాగా గడిపారు. వాసవి డిస్ట్రిక్ట్ చైర్మెన్ వంగవీటి గురుమూర్తి ఆయన సతీమణి శ్రీలక్ష్మి హోలీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి జన్మదిన వేడుకలతో పాటు, అమెరికా దేశంలోని నార్త్ కరోలిన్ ఎన్ఆర్ఐ వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సుధారాణి , వాసవి క్లబ్ సభ్యులు వీరమల్ల సత్యనారాయణ రాజ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాలను పురస్కరించుకొని వారిచే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుడు మట్టయ్య సతీమణి కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్సగా పొందుతుండగా క్లబ్ తరపున రూ.10 వేలు , డిస్టిక్ క్యాబినెట్ సెక్రెటరీ రాచకొండ విజయలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని రూ.8 వేలు, మరో నిరుపేద ఆర్యవైశ్య సభ్యులు సోమయ్య కుటుంబ పోషణకు క్లబ్ తరపున రూ.5 వేలు, రాచకొండ విజయలక్ష్మి రూ.2500 ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు పాల్వాయి రమేష్,మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి రాచకొండ శ్రీనివాసరావు, వాసవి, క్లబ్‌ల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తా లక్ష్మణ్ వీరవెల్లి శ్రీలతా కోటేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, కోశాధికారి యాగా భాగ్యలక్ష్మి , క్లబ్ సభ్యులు మురారి శెట్టి రమేష్, గోళ్ళ సుధాకర్, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ,వెంపటి వెంకన్న, గుండా సత్యనారాయణ, పీవిటీ,రాచకొండ రామకోటేశ్వరరావు ,గెల్లి మహాలక్ష్మి ,ధనలక్ష్మి , కొత్తా పద్మ ,పావని, నర్మద, అనిత అరుణ,సద్గుణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రజలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సాంప్రదాయపరంగా జరిగిన హోలీ కార్యక్రమంలో పాల్గొని రంగులు చల్లుకొని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండలంలోని వివిధ గ్రామాల్లో హోలీ వేడుకలు నిర్వహించారు.ఉదయం నుండే యువకులు ప్రజలు ఒకరిపై ఒకరు రకరకాల రంగులు చల్లు కుంటూ వేడుకలు జరుపుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. సంబురాలతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు.మున్సిపల్ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా వైద్యాధికారి కోటాచలం, మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్,దుంపల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామగౌడ్, కందుకూరు లక్ష్మయ్య, ప్రవీణ్, సంకేపల్లి నరోత్తంరెడ్డి, శ్రీనివాస్,కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నరేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు జలగం రామచంద్రంగౌడ్, కార్యదర్శి ఐతా శ్రీనివాస్, కోశాధికారి సురేష్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గుండా భాస్కర్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

ఘనంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ జాతర

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మి తిరుపతమ్మ జాతరను రెండు రోజుల నుండి భక్తులు ఘనంగా నిర్వహించారు.సోమవారం అమ్మవారి కల్యాణంతో పాటు మంగళవారం గ్రామస్తులతో పాటు పక్క గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు చెల్లించి మొక్కుకున్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, సామచిన్నవెంకటరెడ్డి, రామాచారి, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మెట్టు అలివేలు, నారాయణరెడ్డి, ఎంపీటీసీ విద్యావతి పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మెన్ జన్మదినవేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ తన పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై శ్రీనివాస్‌గౌడ్‌కు మిఠాయిలు తినిపించి అభినందించారు.అనంతరం కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రెస్‌క్లబ్ హుజూర్‌నగర్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



దేశానికి బీఆర్ఎస్సే దిక్సూచి

నవతెలంగాణ -ఆలేరు రూరల్

అభివృద్ధి సంక్షేమంతో సీఎం కేసీఆర్ పాలన ఆదర్శంగా నిలుస్తుందని దేశానికి బీఆర్ఎస్ దిక్సూచి అని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొల్లూరు కేసీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు వ్యతిరేక పార్టీ బీజేపీ అన్నారు. సీఎం కేసీఆర్ సారాధ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నిరుపేద కుటుంబాలకు ఖాళీ స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇల్లు కట్టుకోవడానికి మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, యువజన విభాగం మండల అధ్యక్షులు బలి కృష్ణ, పాల సెంటర్ డైరెక్టర్ దార సురేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మధు తదితరులు పాల్గొన్నారు

మురుగుకాల్వల పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ -అడ్డగూడూరు

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మురుగుకాల్వ పనులకు పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్‌తో కలసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు నీలగిరి నాగమణి శ్రీనివాస్, చెరుకు మధు ,మారోజు మల్లయ్య, కంచనపల్లి గీతారాణి, బండి విజయ్ ,కో ఆప్షన్ మెంబర్ బండి యాదగిరి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల సమ్మేళనాలతో భవిష్యత్ ప్రణాళికకు ప్రేరణ

నవతెలంగాణ-రామన్నపేట

దశాబ్దాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవడం వల్ల ఉత్తేజాన్ని ఇవ్వడమే కాకుండా భావి జీవన ప్రణాళికకు ప్రేరణనిస్తాయని ప్రముఖ కవి, సాహితీవేత్త దాశరథి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు.మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన 1992-1993 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి గురువులు యాదగిరి, ఎం. ప్రభాకరశర్మ, అచ్యుతరెడ్డి, భిక్షపతి ఆహ్వానించి, ఘనంగా సన్మానించారు. వారికి నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు. ఒక సందర్భంలో కన్నీటి పర్యంతమయ్యారు. తరగతి గదుల్లో చేసిన అల్లరిని జ్ఞాపకం చేసుకొని ఆనందించారు. తీపి జ్ఞాపకము బహుమతులను అందజేసుకొని, తరచూ ఇలాంటి సమ్మేళనాలను నిర్వహించుకోవాలని, చదువు నేర్చుకున్న పాఠశాలకు తోచిన విధంగా సదుపాయాలను కల్పించుటకు సహకరించాలని నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మదూరి వేణు గోపాల్ రావు, కందికట్ల భాస్కర్, ఆవనగంటి శ్రీనువాస్, సత్యనారాయణ రెడ్డి, వనం నర్సింహా, కొంగరి సద్గుణ, గుర్రం రమాదేవి, జీ పద్మ, పి రోజారాణి, పి సరిత, ఎం పద్మ, టీ రీత, కే కృష్ణారెడ్డి, ఏ సతీష్ రెడ్డి, టి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



ఆకుల దేవికి నంది అవార్డు ప్రదానం

పతెలంగాణ-ఆలేరుటౌన్

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడకు చెందిన మహిళ వాకర్స్ క్లబ్, వాసవి సూపర్ స్టార్ విద్యాధరపురం శ్రీ కన్యక పరమేశ్వరి సత్రం నందు సంయుక్తంగా నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాలలో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళగా , కరోనా సమయంలో సేవలు అందించినందుకు పట్టణానికి చెందిన ఆకలి దేవి నంది అవార్డుకి ఎంపికయ్యారు. విజయవాడ నగరంలో విజయవాడ సిటీ మేయర్ వాయన భాగ్యలక్ష్మి, వాసవి క్లబ్బు అధ్యక్షురాలు పానుగంటి లలిత రాణి ,రవికుమార్ , పానుగంటి సుమంత్ , వాసవి క్లబ్బు గవర్నర్ మిత్తింటి శారద గారు, రామలింగరాజు ,అనురాధ ఈ విశిష్ట నంది అవార్డు 2023 అవార్డుకు ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

మహిళా దినోత్సవం కోసం ఎలక్ట్రికల్ రిపేరులో రాణిస్తున్న జ్యోతి

● మహిళలే కనిపించని రంగంలో రాణిస్తూ గుర్తింపు

నవతెలంగాణ-మోత్కూర్

ఆకాశంలో సగం...అవకాశాల్లోనూ సగం.. ఇది నేటితరం మహిళల నినాదం. వృత్తి ఎలాంటిదైనా, పని కష్టతరమైనదైనా, కేవలం మగవారికి సంబంధించిన వ్యవహారమైనా సరే అతివలు అందిపుచ్చుకుంటున్నారు. ఆయా వృత్తుల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవకు చెందుతుంది మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన సూరోజు జ్యోతి. ఆమె ఎలక్ట్రికల్ పనిలో కూలర్స్ , ఫ్యాన్లు, మిక్సీలు, రైస్ కుక్కర్స్ , వాటర్ హీటర్స్ , ఐరన్ బాక్సులు, ఆఫ్ హెచ్ పీ, వన్ హెచ్ పీ మోటార్లు, ఎలక్ట్రికల్ గృహోపకరాల మరమ్మతులను ఇలా రిపేరు చేస్తూ కష్టమర్లతో ఎలక్ట్రికల్స్ వర్క్ లో ఆల్ రౌండర్ గా మన్ననలు పొందుతోంది. ఆమె తన పని ద్వారా మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాల కస్టమర్లకు సుపరిచితురాలు అయ్యింది. భర్త కృష్ణమాచారి మోత్కూరు పీఏసీఎస్ లో సీఈవోగా పని చేసి ప్రస్తుతం రిటైర్ అయ్యారు. 1986లో వారి వివాహం జరగగా, పెళ్లైన కొత్తలో భర్త ఉద్యోగంతో పాటు తాను నేర్చుకున్న పనిని వదలలేక ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటి వద్దే ఎలక్ట్రికల్ రివైండింగ్ వర్క్స్ దుకాణం నిర్వహించేవారు. గిరాకీ చాలా వస్తుండటంతో డ్యూటీకి వెళ్లి వచ్చిన కృష్ణమాచారి సాయంత్రం ఆ వస్తువులు రిపేరు చేసి ఇచ్చేవాడు. జ్యోతి డిగ్రీ వరకు చదువుకుంది. వారికి పెద్ద కుమారుడు రంజిత్ , చిన్న కుమారుడు రోహిత్ ఉన్నారు. భర్త ఎలక్ట్రికల్ వస్తువులు రిపేరు చేస్తుంటే చేదోడువాదోడుగా ఉండేది. భర్త డ్యూటీకి వెళ్లిపోయాక వచ్చిన గిరాకీ మళ్లీ పోతుండటం చూసి ఉదయం, సాయంత్రం వేళ భర్త చేస్తున్న పనిని చూసి పట్టుదలతో నేర్చుకుంది. ఓ వైపు పిల్లలను చూసుకోవడం, స్కూల్ కి పంపడం, ఇంటి పనులు చేస్తూనే రెండు, మూడు నెలల్లో పూర్తిస్థాయిలో పని నేర్చుకుని వస్తువులు మరమ్మతు చేయడం ప్రారంభించింది. భర్తకు వచ్చే కొద్దిపాటి జీతం కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో తానూ పని చేస్తే చన్నీళ్లకు వేడినీళ్లలా కొంత ఆసరా అవుతుందని భావించి జ్యోతి షాపును పూర్తిస్థాయిలో నిర్వహించడం ప్రారంభించింది. షాపును విస్తరించడం కోసం తొలినాళ్లలో బ్యాంక్ లోన్ కూడా తీసుకుంది. వచ్చిన కస్టమర్లను ఇబ్బంది పెట్టకుండా, ఎక్కువ సేపు వెయిట్ చేయించకుండా వెంటనే మరమ్మతు చేయించి ఇస్తుండటంతో



కష్టమర్లలో మంచి పేరు ఏర్పడింది. రానురాను భార్య జ్యోతి పూర్తిస్థాయిలో షాపు నిర్వహిస్తుండటంతో భర్త కృష్ణమాచారి కూడా తన ఉద్యోగ విధులకే పరిమితమయ్యారు. 28 ఏళ్లుగా అదే వృత్తి లో రాణిస్తూ నేడు పట్టణంలో హరి ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తుంది. మహిళలే పెద్దగా కనిపించని వృత్తిలో రాణిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రస్తుతం పెద్ద కుమారుడు రోహిత్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా, చిన్నకుమారుడు చదువుకుంటున్నాడు. భర్త ప్రభుత్వ ఉద్యోగం చేస్తుంటే గృహిణులుగా ఇంటికే పరిమితమైన మహిళలు ఉన్న ఈ రోజుల్లో కుటుంబానికి అండగా ఉంటూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న జ్యోతిని పలువురు ప్రశంసిస్తున్నారు.



మాధవరెడ్డి ఆశయ సాధన కోసం కృషిచేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని టీడీపీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో మాధవరెడ్డి 23వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి కాంస్య విగ్రహానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం హన్నూబాయి మాట్లాడుతూ మాధవరెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అహర్నిషలు కృషిచేశారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సిలివేరు నర్సింహా, నల్లపర్వతాలుయాదవ్, మారగోనిఅశోక్‌గౌడ్, ముత్యాలపాపిరెడ్డి, తడక కోటేశ్వర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల , పట్టణ కేంద్రాలలో మాజీ హోం మంత్రివర్యులు ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి మంగళవారం.కార్యక్రమాన్ని ఎలిమినేటి యువసేన కన్వీనర్ ముత్యాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశముకి, కొత్తగూడెం మాధవరెడ్డి భవనం మాధవరెడ్డి చౌరస్తా లోని ఆయన కాస్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి కోటపుష్పలత మల్లారెడ్డి, వైస్ చైర్మెన్‌బాత్క లింగస్వామి, పిఎసిఎస్ చైర్మెన్ కందడి భూపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొమురెల్లి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాటే సుధాకర్, రెడ్డి, రైతు సమయమైన సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పగిళ్ల సుధాకర్ రెడ్డి దొడ్డమోని చంద్రం యాదవ్ మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు



సేవలు సంతృప్తిని, కీర్తి ప్రతిష్టలను పెంపొందిస్తాయి

● ప్రముఖ సాహితీవేత్త, దాశరధి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల

నవతెలంగాణ -రామన్నపేట

సొంత నిధులు వెచ్చించి మండలంలోని వెల్లంకి గ్రామంలో రూ.80 లక్షలతో కార్పొరేటు స్థాయిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించి, గ్రామానికి అంకితం ఇచ్చిన సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డిని సోమవారం ప్రముఖ సాహితీవేత్త, మధురకవి, దాశరధి పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య తన గ్రంథాలయ ఆవరణలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా సర్పంచ్ మహేందర్ రెడ్డి కి సూచిస్తూ ఆశీర్వదించారు. గ్రామానికి, ప్రజలకు నిస్వార్థంగా చేసే సేవలు సంతృప్తిని ఇవ్వడమే కాకుండా కీర్తి, ప్రతిష్టలను పెంపొందింపచేస్తాయని, చిరకాలం ప్రజల హృదయాలలో నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కృష్ణారెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, ఎడ్ల శ్రీధర్ రెడ్డి, పోలు చంద్రశేఖర్ రెడ్డి, ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, తాటిపాముల స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా అంజుమాన్

నవతెలంగాణ-భువనగిరి

అంజుమాన్ ఇస్లాహుల్ ముస్లీమీన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువన జిల్లా మొత్తంగా పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమయ్యే శిక్షణా, పుస్తకాలను ఉచితంగా అందజేయనున్నట్లు అంజుమాన్ కమిటీ అధ్యక్షులు ఎం.ఎ.రహీం తెలిపారు. మంగళవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐఏఎస్ ఐపీఎస్‌ల అధికారులతో సెమినార్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగం ఉంటుందన్నారు. గ్రూప్-2 ,గ్రూప్ 3,గ్రూప్-4 పేద విద్యార్థులకు కులమతాలకతీతంగా ప్రతిభగల విద్యార్థులకు పోటీపరీక్షల్లో కావలసిన సామాగ్రితో పాటు ఆర్థికంగా సహకారం అందజేస్తామన్నారు. ఎల్లవేళలా విద్యార్థులకు అంజుమాన్ కమిటీ అండగా ఉంటుందని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాజా బషరుద్దీన్,ఎక్బాల్ చౌదరి, అమీన్ మామన్ హనీఫ్ జలీల్ ఫరోక్ ఎండి షరీఫ్ అబెద్ అలి. సుజౌద్దీన్. జాకీర్ పాల్గొన్నారు.

ఘనంగా మాస కల్యాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని గోపాల లాయపల్లిలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో పౌర్ణమి పురస్కరించుకుని మంగళవారం స్వామివారి మాస కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మొల్ల విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఈ నెల 13న తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలనీ కుమ్మరి (శాలివాహన)సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మొల్లవిగ్రహ ప్రారంభ ప్రచార కరపత్రమును కుమ్మరి సంఘ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, కోశాధికారి చిలువేరు లారి బిక్షం, గౌరవ సలహాదారులు చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం, చిలువేరు వీరేశం,చిలువేరు శంకర్, వెంకటేష్, కృష్ణ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు సన్మానం

నవతెలంగాణ నల్గొండ

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జనయేతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని సుశ్రుత గ్రాముల వైద్యుల సంఘం భవనంలో జనయేతీ ఫౌండేషన్ వ్యవస్థాపికులు మునీర్ ఆధ్వర్యంలో ఆర్ఎంపిలు కంబాల శివలీల, రేణుక , మణి కుమారి , శోభా , రేణుక , లను సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత రాజ్యాంగం మహిళలు, పురుషులకు సమాన హక్కులు కల్పించిందన్నారు. మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నా వారికి హక్కులు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జనయేతీ ఫౌండేషన్ అధ్యక్షులు గాద నరసింహ, ద్రోణాచారి, హుస్సేన్, రాము , పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీరామలింగేశ్వరుని కల్యాణం

నవతెలంగాణ-మోత్కూరు

మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం మంగళవారం ఉదయం ఆలయ ఆవరణలో కన్నుల పండువగా నిర్వహించారు. సోమవారం రాత్రి కామ దహనం అనంతరం పార్వతీ సమేతుడైన రామలింగేశ్వరున్ని భక్తులు పల్లకిలో మోస్తూ పట్టణంలో పుర వీధుల గుండా కోలాట బృందం, భజన భక్తుల ఆటపాటలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ప్రజలు తమ ఇళ్ల ముందుకు వచ్చిన స్వామివారికి మంగళ హారతులు పట్టి, టెంకాయలు కొట్టి పూజలు చేశారు. పట్టణంలో ఊరేగింపు అనంతరం మంగళవారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో ఆలయానికి చేరుకున్న స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్, కమల దంపతులు స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే కిశోర్, కమల దంపతులకు అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేశారు. ఎమ్మెల్యే కిశోర్ కుమార్, కమల దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్, మంజుల దంపతులు పట్టువస్త్రాలతో సన్మానించారు. అనంతరం రంగురంగుల పువ్వులతో అలంకరించిన మండపంలో రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేద పండితులు పూజారులు పారునంది వెంకటరమణశర్మ, హరిబాబుశర్మ, లక్ష్మణమూర్తిశర్మ, రామలింగం, నవీన్ శర్మ, మణికంఠశర్మలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మెన్ బి. వెంకటయ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష లెంకల సుజాత, ఎర్రబెల్లి మల్లమ్మ, మలిపెద్ది రజిత, వనం స్వామి, దబ్బెటి విజయ, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, గుర్రం కవిత, కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, పోలినేని ఆనందమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండా సోంమల్లు, టి.మేఘారెడ్డి, పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఇండోర్ స్టేడియం ఆవరణలో రేపు జరిగే మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీసా మహేశ్వరి ,ఆలేరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ మహిళలకు మండల కేంద్రంలో ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు మహిళా దినోత్సవం సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, రక్త సేకరణ,మొక్కలు నాటే కార్యక్రమంకు హీల్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నిర్వహిస్తున్నారని అన్నారు. మహిళలందరూ తమ ఆధార్ కార్డు జిరాక్స్ తో వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

9వ వార్డు పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామని వార్డు కౌన్సిలర్ మోర్తాల సునీత రమణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. , తెలంగాణ ఉద్యమం నుండి ముందుండి రెండు సార్లు ఆలేరు శాసన సభ్యురాలుగా గెలిచన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ని, ఆలేరు పురపాలక పరిది లోని 9వ వార్డు అభివృద్ధి కోసం స్వాంత నిధుల నుండి వార్డు అభివృద్ధి కి నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్డీఎఫ్ స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి 9వ వార్డు అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షలు మంజూరు చేశారని తెలిపారు.

తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం

ఆలేరుటౌన్ : రాష్ట్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాల్ రెడ్డి సాంబిరెడ్డి అన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం"కార్యకరమాన్ని ఆలేరు నియోజక వర్గం నుండి యాదగిరి లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులతో నిర్వహించేందుకు పార్టీ రాష్ట్ర కమిటీ నేతలతో చర్చించారు. యాదగిరిగుట్టలో 15న బుధవారం పార్టీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణామాచారి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించ ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి ,ఆలేరు మండల అధ్యక్షుడు మల్ రెడ్డి సాంబిరెడ్డి,ఆలేరు పట్టణ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, కొంతం సిద్దార్థ,యాదగిరిగుట్ట మండల నాయకులు రేగు భాలనార్సింహ, చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, మోట కొండూరు మండల నాయకులు అనంతుల నర్సిహ్మారెడ్డి ,సిద్దగొని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ ఉత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో హోలీ ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు సోమవారం అర్ధరాత్రి జిల్లా పలు ప్రాంతాలలో కామా దహనం నిర్వహించారు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు భోనగిరి శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి భువనగిరి పట్టణంలో పర్యటిస్తూ చిన్నారులతో పెద్దలతో హోలీ జరుపుకున్నారు రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేంద్ర ఆధ్వర్యంలో భోనగిరి పట్టణ హనుమాన్వాడలో ఉదయం హోలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మై ఫ్రెండ్ అసోసియేషన్ నిర్వాహకులు చల్లగురుగుల రఘుబాబు బెండ బాలరాజ్ , బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ ఉత్సవాలు జరుపుకున్నారు గతంలో ఎన్నడూ లేనివిధంగా చాలామంది పాత స్నేహితులు కలుసుకొని



భువనగిరిలో...



ఆలేరులో..

ఉత్సవాలు నిర్వహించుకోవడం ప్రజలను ఆకట్టుకుంది పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు మద్యం షాపులను సీజ్ చేసిన మద్యం షాపులను సీజ్ చేసిన మద్యం పట్టణంలో ఏరులై పారింది..

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో మంగళవారం హోలీసంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోళి సంబరాలు జరుపుకున్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆటపాటలతో పలువురిని అలరించారు. అనంతరం ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమాల్లో సింగిల్‌విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, కోరగోని లింగస్వామి, నాయకులు ఉడుగు వెంకటేశ్‌గౌడ్, తాడూరి పరమేశ్, వరగంటి రాజేందర్‌గౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, పరమేశ్, చింతల తిరుమల్‌రెడ్డి, గోశిక నర్సింహా, సుభాశ్, యాట కిరణ్‌కుమార్, మామిడి రాములు, గణేశ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మండలం పలు గ్రామాలలో మహిళలు యువకులు ప్రజా ప్రతినిధులు అధికారులు మంగళవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు చిన్నారులలైతే ప్లాస్టిక్ డబ్బాలో రంగు పోసుకొని ఇల్లులు తిరుగుతూ జదిరి జదిరి అంటూ పాటలు పాడారు మహిళలు యువకులు ఒకరికొకరు కోడిగుడ్లు కొట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమవారం రాత్రి గ్రామ యువకులు కాముడి దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల మహేందర్, గంగానబోయిన బాలకృష్ణ ,చింతల చంద్రం, యాట కిషన్, వీఆర్ఏ పరశురాములు, బంగారయ్య, శ్రీను, ఇస్తారు ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో మంగళవారం హోలీ సంబరాలు స్నేహితులు, స్వచ్చంద సంస్థలు, వాకర్ అసోసియేషన్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రంగులు చల్లుకొని నిర్వహించారు. చికెన్ మటన్ షాపులు పండగ సందర్భంగా కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో పూల నాగయ్య , నీలం వెంకటస్వామి ,పుట్ట మల్లేశం, కొలుపుల హరినాథ్, మంగ నరసింహులు, జి నాగరాజు, బేతి రాములు, ఎండి జయినుద్దీన్, ఏలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్ , కొప్పు ఉమేష్, షకీలా, శ్రీనివాస్,పత్తి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో సోమవారం రాత్రి బీఆర్ఎస్ కార్యకర్తలు మూడో వార్డు కౌన్సిలర్ బేతి రాముల ఆధ్వర్యంలో వర్తక సంఘం సభ్యులు కామ దహన కార్యక్రమం నిర్వహించారు.పీఏసీఎస్ వైస్ చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, బింగి నరసింహులు, శేఖర్,మురారిశెట్టి రాజేశ్వర్,శ్యామ్,అయిత నాగరాజు, ఎల్లయ్య ,లింగం ,బేతి కృష్ణ హరి,శ్రీనివాసు, బెతివిటల్, కిరణ్, సిద్దులు, సాయి స్ఫూర్తి ఫిజియోథెరపీ నిర్వాహకులు రాజు, స్వామి ,వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : హోలీ పండుగ వేడుకలు, పట్టణ కేంద్రంలో మండల వ్యాప్తంగా ఘనంగా. భువనగిరి మండలంలోని హోలీ వేడుకల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపిపి ఏసుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు , భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజు , పిసిసి కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మండల అధ్యక్షులు కోట పెద్ద స్వామి, నూచు నాగయ్య యాదవ్, ఏడ్ల శ్రీనివాస్, వి.ఆదినారాయణ, జంగయ్య యాదవ్, పాక వెంకటేష్ యాదవ్, శివకుమార్, చిన్నమ్ శ్రీనివాస్, కొల్లూరి రాజు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉషయ్య వర్ధంతి

నవతెలంగాణ -చిట్యాల

మండలం వెలిమినేడు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చిన్నం ఉషయ్య 38వ వర్ధంతిని ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఉషయ్య స్తూపానికి ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ ,మండల కార్యదర్శి ఆరూరి శ్రీనుతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నం ఉషయ్య చిన్నతనం నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై గ్రామంలో ఉన్న సమస్యలపై జరిగే ఆందోళనలో పాల్గొనేవారు నిజాయితీగా నిస్వార్థంగా ఏమి ఆశించకుండా పార్టీ జెండా భుజాన పట్టుకొని ప్రతి చిన్న సమస్య పైన స్పందించి పరిష్కారం కోసం కృషి చేసేవారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు నెల్లికంటి నరసింహ ఆరూరి షంబయ్య పార్టీ గ్రామ కార్యదర్శి పంది నరేష్, పోలాగోని సత్తయ్య, దేశ బోయిన నరసింహ మామిడి రాములు, దేశ బోయిన లింగస్వామి, అరూరి దుర్గయ్య అరూరి నర సింహ దాసరి బిక్షం గోలి నరసింహ, మంకాల ముత్యాలు, వరికుప్పల నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు గోలి సాయికిరణ్ ఆరూరి పవన్ కూరాకుల బాలు పాల్గొన్నారు.

చెరువుగట్టులో పౌర్ణమి మాస కల్యాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వా మి దేవస్థానంలో పౌర్ణమి పురస్కరించుకుని మంగళవారం స్వామివారికి మాస కల్యాణము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ శర్మ ,రాంబాబు శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.